keratam.in
www.digital.keratam.in
# కెరటం
గురువారం, 08 డిసెంబర్ 2022 పేజీలు 08

## క్రీడల్లో మరింత రాణించాలి

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్
- షూటింగ్ బాల్ జాతీయ స్థాయి క్రీడాపోటీలకు ఎంపికైనా క్రీడాకారిణికి సన్మానం
- రూ.పది వేల ఆర్థిక సహాయం అందజేత

3



# త్వరలో జిల్లాకు సీఎం

## పర్యటనకు ఖరారు కానున్న తేదీలు

- జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంతో పాటు, జిల్లా నూతన సముకృత కలెక్టరేట్ ప్రారంభోత్సవం...
- సీఎం కేసీఆర్ చేతుల మీదుగా నాటడానికి జమ్మి చెట్లు సిద్ధం
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నిర్మాణ పనులను పరిశీలించిన రేగా



**శామ్, డిసెంబర్07(కెరటం ప్రతినిధి)**

జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంతో పాటు, జిల్లా నూతన సముకృత కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి త్వరలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రానున్నారని, అందుకు త్వరలోనే తేదీలు ఖరారు కానున్నాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రైటర్ బస్తీలోని ఎల్ఐసి ఆఫీస్ పక్కన నూతనంగా నిర్మించి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ నాయకత్వంలో జిల్లాలలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు సకల హంగులతో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నదని అన్నారు. పార్టీ బలోపేతం, కార్యకర్తల సమావేశాలు అవగాహన సదస్సులు నిర్వహించుకోవడానికి అధికార బీఆర్ఎస్ జిల్లా పార్టీ ఆఫీసులను నిర్మించుకున్నామన్నారు, సుమారు 1000 మంది పైగా కార్యకర్తలు కూర్చుని సమావేశం జరుపుకునేలా సౌకర్యవంతంగా వీటిని నిర్మించుకున్నా మన్నారు, సమావేశం పార్కింగ్, వంటగది, స్టోర్ రూమ్, వాచ్మెన్ ,గదులు వీటిలో అందుబాటులో ఉన్నాయ న్నారు. జిల్లా పార్టీ ఆఫీసులను అన్ని వసతులతో సౌకర్యంగా నిర్మించుకున్నామన్నారు. అన్ని ఆధునూతన హంగులతోనే నిర్మించడం జరిగిందన్నారు. వీటి ప్రారంభోత్సవం తర్వాత ఇక పార్టీ కార్యక్రమాలు కార్యకర్తల సమావేశాలు వీటిలోనే ఏర్పాటు చేయనున్నామన్నారు. అనుకూలమైన స్థలాల్లో పార్టీ ఆఫీసులు నిర్మాణం చేసుకున్న నేపథ్యంలో పార్టీ సమావేశాలు ఇక ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యవంతంగా జరుగుతాయని పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ పెంపుతో పాటు విద్య ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నాయి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం కేసీఆర్ పర్యటన త్వరలో తేదీలు ఖరారు కారు ఉన్నాయని వారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు. అందిస్తున్న ఏకైక రాష్ట్రం బీఆర్ఎస్ పార్టీనే అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు.










## జిల్లా కలెక్టర్, ఎస్పీతో రేగా ప్రత్యేక భేటీ

**శామ్, డిసెంబర్07(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, జిల్లా ఎస్పీ కార్యాలయం నందు ఎస్పీ డాక్టర్ వినీత్‌తో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా సమీకృత కలెక్టరేట్ భవనం, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవాలు ఉంటాయన్నారు, త్వరలో సీఎం కెసిఆర్ పర్యటన నేపథ్యంలో విజయవంతం చేసేదందుకు అందరు సమన్వయంతో కృషి చేయాలని, వీలైనంత త్వరగా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు, అదేవిధంగా సీఎం కేసీఆర్ లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించే అవకాశాలు ఉన్న నేపథ్యంలో, సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు, విఐపి వాహనాల పార్కింగ్ ప్రజల వాహనాల పార్కింగ్ తీసుకోవాల్సిన అంశాల మీద వారు సుదీర్ఘంగా చర్చించడం జరిగింది.






## రాజ్ భవన్ ముట్టడి అడ్డుకున్న పోలీసులు

- హైద్రాబాద్ లో భద్రాది జిల్లా సిపిఐ నేతల అరెస్టు

2

# రాజ్ భవన్ ముట్టడి అడ్డుకున్న పోలీసులు

- హైద్రాబాద్ లో భద్రాది జిల్లా సిపిఐ నేతల అరెస్టు
- ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా




**శామ్, డిసెంబర్07(కెరటం ప్రతినిధి)**

గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం చేపట్టిన ఛలో హైద్రాబాద్రా, రాజ్ భవన్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. రాజ్ భవన్ ముట్టడి చేసేందుకు జిల్లా నుంచి వెల్లిన 150 మంది సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఖైరతాబాద్ జంక్షన్, రాష్ట్ర పార్టీ కార్యాలయం మఖ్దుం భవన్, రైల్వే స్టేషన్, బస్టేషన్ ల వద్ద పోలీసులు అస్టు చేసి నగరంలోని ఏడు స్టేషన్లకు తరలించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, మరికొందరు జిల్లా నేతలు, కార్యకర్తలను పోలీసులు నాంపెల్లి పోలీస్టేషనుకు తరలించి నిర్బందించారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ స్టేషన్లో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు, గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నాటి గవర్నర్ వ్యవస్థను ఆసరా చేసుకొని కేంద్రంలోని మోడీ సర్కార్ ప్రజాస్వామ్యాన్ని భూనిస్తున్నారని విమర్శించారు. గవర్నర్ వ్యవస్థ కేంద్ర ప్రభుత్వం కీలుబొమ్మగా మారిందని, మోడీ ఆదేశాలతో ప్రజాస్వామ్యయుతంగా ఏర్పాటైన బిజెపీయేతర రాష్ట్ర ప్రభుత్వాను ఇబ్బందులకు గురిచేస్తున్నార న్నారు. గవర్నర్ వ్యవస్థకు సంబందంలేని విష యాల్లో జోక్యం చేసుకుంటూ ప్రజాస్వామ్యానికి చీడపురుగులా ఈ వ్యవస్థ మారిందన్నారు. రాష్ట్రాలకు, రాష్ట్రాల ప్రయోజనాలకు ఎలాంటి ఉపయోగంలేని బ్రిటీష్ కాలంనాటి వ్యవస్థను అని, ప్రజల ఓట్లతో ఎన్నికైనా శాసన వ్యవస్థ, పాలకవర్గం ఉన్నతర్వాత ఎలాంటి అధికారంలేని రబ్బరు స్టాంపులాంటి గవర్నర్ వ్యవస్థతో పనేంటని ప్రశ్నించారు. తక్షణమే ఈ వ్యవస్థను రద్దు చేయాలని లేనిపక్షంలో ఉద్యమాలు మరింత ఉదృతంగా కొనసాగిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర రాజధానితోపాటు జిల్లా వ్యాపితంగా ముందస్తు అరెస్టు చేసిన సుమారు మూడు వేల మంది నాయకులు, కార్యకర్తలను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టైన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా జిల్లా నాయకులు వి.పూర్ణచందర్రావు, పద్మజ, రత్నకుమారి, అక్కి నర్సింహారావు, ఉడుత ఐలయ్య, ఉప్పుశెట్టి రాహుల్, వేల్పుల మల్లిఖా ర్జున్రావు, ఎస్ కె నాగుల్ మీరా, విజయలక్ష్మి, షాహీన్, భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.






## పరకలగండి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో వంట

- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హెచ్ఎం,వార్డెన్ లపై చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం

**శామ్, డిసెంబర్07(కెరటం ప్రతినిధి)**



పరకలగండి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం అన్నారు. దమ్మపేట ఏటీడీఓ పరిధిలోని దమ్మపేట మండలం పరకలగండి ఆశ్రమ పాఠశాలను ఎస్ఎఫ్ఐ నాయకత్వం బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులతోనే వంట చేస్తున్నారని, డైలీ వైస్ వర్కర్లు సమ్మెలో ఉన్న కాలంలో ప్రైవేట్ వర్కర్లతో వంట చేయించాలన్న డిడి ఆదేశాలను ఖాతరు చేయకుండా, హెచ్ఎం, వార్డెన్లు విద్యార్థులతో వంట చేయిస్తున్నారని తెలిపారు. మెనూ పాటించడంలేదనీ, విద్యార్థులకు ఇవ్వాల్సిన కోడిగుడ్లు, అరటిపండ్లు ఇవ్వడం లేదన్నారు. వార్డెన్ దగ్గరుండి పిల్లలతో పని చేయించడం ఏంటని ప్రశ్నించారు. విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న హెచ్ఎం, వార్డెన్ లతో ఎస్ఎఫ్ఐ వాగ్వాదానికి దిగారు. తక్షణమే డిడి స్పందించావలనీ, విద్యార్థులతో పనిచేయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి నవీన్ పాల్గొన్నారు.




## మున్సిపల్ కమీషనర్ని మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ కౌన్సిలర్ల ప్రతినిధి బృందం

- గూడెం పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన సిపిఐ కౌన్సిలర్లు
- గూడెం అభివృద్ధిలో ప్రతిపక్షంగా మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది

**శామ్, డిసెంబర్07(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం మున్సిపాలిటీకి నూతనముగా నియమించబడిన కమిషనర్ జి.రఘును సిపిఐ కౌన్సిలర్ల ప్రతినిధి బృందం బుధవారం మర్యాదపూర్వక కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో ప్రధానంగా నెలకొన్న కిన్నెరసాని మంచినీటి సమస్య,పారిశుద్ధ్యం,సీసీ డ్రైన్లు,రోడ్లు,ఇంటి నెంబర్లు, తదితర సమస్యలతో పాటు పందులు ,కోతుల నివారణ తదితర సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.అధికార,ప్రతిపక్షం అనే వ్యత్యాసం లేకుండా అన్ని వార్డును సమానంగా చూడాలని, మీరు చేసే ప్రతిఅభివృద్ధి పనిలో మా సహకారం ఉంటుందని వారు హామీ ఇచ్చారు.36 వార్డులో వార్డు విజిట్ పెట్టుకొని ప్రధాన సమస్యలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాన్ని చూపించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. నూతన కమిషనర్ ని కలిసిన వారిలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్లు కంచర్ల జములయ్య,బోయిన విజయ్ కుమార్, పోలోజు సత్యనారాయణ చారి,భూక్య శ్రీనివాస్,సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు, సిపిఐ పట్టణ సహకార దర్శి మాచర్ల శ్రీనివాస్, ఏఐటియుసి నాయకులు నేరెళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పడిపూజలో పాల్గొన్న ఎడవల్లి

**శామ్, డిసెంబర్07(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం రామాలయం దగ్గర ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవంలో టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎడవల్లికి ఘనంగా స్వాగతం పలికి,సన్మానం చేశారు. అనంతరం అయ్యప్ప స్వామివారికి ఎడవల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఎడవల్లి మాట్లాడుతూ అయ్యప్పను హరిహారసుతుడని, ధర్మశాస్త్ర,మణికంఠుడు, మహిషి అనే రాక్షసినీ చంపి అయ్యప్ప శబరిమలైలో వెలిసాడుని గుర్తు చేశారు. కేరళలోని శబరిమలై హిందువుల ప్రధాన యాత్ర స్థలంలో ఒకటని, శబరిమలైలో అయ్యప్పను బ్రమ్మాచారిగా పూజిస్తారని, అయ్యప్ప సన్నిదిదికి ప్రతి యేట ఐదు కోట్ల మంది భక్తులు దర్శనర్థులై వెళు



తుంటారని పేర్కొన్నారు. కంచిలోని కామాక్షి అమ్మవారి ప్రధాన ఆలయం వెనుకవైపు చేతిలో కొరడాతో అయ్యప్ప తన ఇరువురు దేవేరులతో దర్శనిమిస్తారని, చాలా నిష్ఠ కలిగిన దేవుడు అయ్యప్ప అని, నియమ నిష్టాలతో 41 రోజులు పూజిస్తే ఆ అయ్యప్ప కోరుకున్న వారికి కొంగు బంగారమై కోరుకున్న కోరికలు నెరవేరుస్తారని, అయ్యప్ప స్వామి దయ, కృప కొత్తగూడెం నియోజకవర్గ ప్రజాలందరిపై ఉండాలని అందరి కుటుంబాలు బాగుండాలని ఆయువు ఆరోగ్యాలతో అష్టఐశ్వర్యలతో పిల్లపాపలతో అందరూ బాగుండాలని టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్, లక్మిదేవిపల్లి మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, కమిటీ సభ్యులు జక్కుల శ్రీనివాస్ యాదవ్, ఏళ్లవుల రమేష్, రాజబోయిన మల్లయ్య, బండి శ్రీనివాస్, రాజబోయిన మల్లేష్, తరాల నాని, ఈర్ల కోమరయ్య, జక్కుల నగేష్, ఈర్ల ఐలయ్య, చింతని పరిపూర్ణ, బండారి సందీప్, తరాల దామోదర్, ఎల్లవుల సతీష్, మల్లయ్య, కిషోర్, రమేష్, మల్లెమ్పుడి కేశవరావు, వసంత్ తదితరులు పాల్గొన్నారు.






## క్రీడల్లో మరింత రాణించాలి

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్
- షూటింగ్ బాల్ జాతీయ స్థాయి క్రీడాపోటీలకు ఎంపికైనా క్రీడాకారిణికి సన్మానం
- రూ.పది వేల ఆర్థిక సహాయం అందజేత

**శామ్, డిసెంబర్07(కెరటం ప్రతినిధి)**

క్రీడల్లో మరింత రాణించాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. షూటింగ్ బాల్ జాతీయ స్థాయి క్రీడాపోటీలకు ఎంపికైన మండల పరిధిలోని కిన్నెరసానిలో నివాసం ఉండే మోకాళ్ళ పూజితను పట్టణంలోని స్వేరోస్ జిల్లా కార్యాలయంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 9,10,11వ తేదీలలో ఆదిలాబాద్ జిల్లాలో జరగనున్న జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడాపోటీలలో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర జట్టులో పాల్వంచకు చెందిన పూజిత ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పూజిత జాతీయ పోటీలలో రాణించి అంతర్జాతీయ స్థాయి పోటీల్లో కూడా పాల్గొని జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా పూజితకు స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు తాళ్ళూరి హరిబాబు పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకబత్తిని వీరయ్య, సాయి, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, రంజిత్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు నాగాసీతారాములు

**శామ్, డిసెంబర్07(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెంనియోజకవర్గం,పాల్వంచలోని సుగుణా గార్డెన్స్ నందు దమ్మాలపాటి. శ్రీనివాసరావు గారి కుమారుడు "నవీన్ వెడ్స్ జాహ్నవి"వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు.



## అమ్మవారి పునర్ ప్రతిష్టా కార్యక్రమాన్ని అడ్డుకుంటున్నరు

- అధికార పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలి
- ఆలయ నిర్వాహకులు తలారి అశోక్

**శామ్, డిసెంబర్07(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం పట్టణంలోని రైతు బజార్ వద్ద శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయం నూతనంగా నిర్మించి విగ్రహ ప్రతిష్టా ఈ నెల 10,11,12,13 తేదీల్లో ముహూర్తం నిర్వహించగా యాగశాల కొరకు ఏర్పాట్లు చేస్తుండగా కొంతమంది అధికార పార్టీ నాయకులు అడ్డుకుంటున్నరని ఆలయ నిర్వాహకులు తలారి అశోక్ ఆరోపిం చారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూలి లైన్ రైతు బజార్ వద్ద గల పోచమ్మ ఆలయంలో 60 సంవత్సరాల నుండి మా పూర్వీకులు తద నంతరం తాము ఆలయ ఖర్చులు అన్ని భరిస్తూ పూజలు కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాత ఆలయం శిథిలావస్థకు చేర డంతో కొత్తగా ఆలయం నిర్మించి విగ్రహ ప్రతిష్టాకు ముహుర్తం తేదీ నిర్ణయించగా కొంతమంది అధికార పార్టీ నాయకులు అడ్డుకుం టున్నారని, గతంలో ఇలానే అడ్డుకుంటే పోలీసులకు పిర్యాదు సైతం చేయడం జరిగిందని, పోలీసులు చర్యలు తీసుకోలేదని, మరల ఇప్పు డు నిర్మాణ పనులు ప్రారంభించగా పనులు అడ్డుకుంటున్నారని అధికా రులు స్పందించి సదరు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.





## అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగాసీతారాములు

**శామ్, డిసెంబర్07(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం, పాల్వంచలోని శ్రీ రుక్మిణి రాధాకృష్ణ ఆలయం నందు అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న భక్తులు నిర్వహించిన పడిపూజ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి ఆశీస్సులు తీసుకున్న టిపిసిసి సభ్యులు నాగాసీతారాములు, ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు వల్లపు.యాకయ్య అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.